విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
సోమవారం 22, డిసెంబరు 2025

చింతలవీధిలో రగ్గులు పంపిణీ

రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్‌కుమార్

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ చింతలవీధిలో హృద్దులకు ఆదివారం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ రగ్గులు పంపిణీ చేసారు. రోజు రోజుకి చలి త్రివ్రత పెరుగుతుండడంతో చింతలవీధిలో 30 మంది హృద్దులకు మూడవ విడత రగ్గులు పంపిణీ చేసారు.చింతలవీధి గ్రామంలో గతంలో ప్రమాదానికి గురైనవారు అలాగే హృద్దులు చలి ముదురుతుండంతో చలి భారీనుంచి రక్షించుకోవాలని ఆయన అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వేడినీళ్ళు తాగాలని, వేడి ఆహార పదార్ధాలు తినాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతలవీధి యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, గుత్తులపుట్టు యూనిట్ ఇంచార్జ్ కొంతెలి వెంకట ప్రసాద్, వంతల రమేష్, సీదరి భీముడు, వంతల పద్మ, కిల్లో శ్రీను, బిరిడీ సుబ్బారావు, కిముడు బొంజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలే బలం

విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 21న ప్రభుత్వం ప్రతిష్టమాత్మకంగా నిర్వహించిన పోలియో ఆదివారం కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ ఎంపీపీ స్కూల్ నందు హాజరై 21 మంది చిన్నారులకు దగ్గరుండి పోలియో చుక్కలు వేయించారు. అలాగే పాడేరు మండలం కిండంగి పంచాయితీ సెరిబయలు గ్రామంలో రాష్ట్ర జీసీసీ సభ్యులు బొర్రా నాగరాజు పోలియో ఆదివారం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ పల్స్ పోలియో కార్యక్రమం నిండు జీవితానికి రెండు చుక్కలు అని, ప్రతిచిన్న పిల్లా, పిల్లాడికి ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగ వేయించాలన్నారు.ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం సాధిస్తుంద న్నారు. బారతదేశం పోలియో రహితదేశం కానీ కొన్ని దేశాల్లో పోలియో ఇంకవుంది, మళ్ళీ తిరిగి రావచ్చు. పోలియో నుంచి రక్షించడంలో ఎలాంటి తప్పులు చేయవొద్దు. పోలియో మొతాదును ప్రతిసారి ఇవ్వాలని అన్నారు. పోలియోపై విజయం సాధించడంలో దేశానికీ తోడుపడదమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, వంతల రమేష్,అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరి, వైద్య సిబ్బంది అన్నపూర్ణ, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ : రెండు చుక్కలు నిండు జీవితమని తెలుగుదేశం పార్టీ టీఎన్‌టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన పాల్గొని 0 నుంచి 5 సంవత్సరం లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆశ కార్యకర్త మేరీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఐదేళ్లలోపు పిల్లలు కలిగిన ప్రతి

ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో ఆదివారం అనే నినాదాలతో తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ రమేష్ నాయుడు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-05 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వారి నిండు జీవితానికి రక్ష అన్నారు. ఆరోగ్యం మరియు శక్తీ సామర్థ్యం పెంచే విదంగా ప్రతి ఒక పిల్లలకు పోలియో చుక్కలు వేయించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఆశ కార్యకర్త, అంగన్వాడీలు, ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు 0.5 ఏళ్లలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

చింతపల్లి : నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం లంబసింగి గ్రామ పంచాయతీ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ కొర్రా రఘునాథ్, అల్లూరి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు లోచలి వరప్రసాద్ లు హాజరై శిశువులు, చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో ఆదివారం అనే నినాదాలతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, సి హెచ్ డబ్ల్యు లు పాల్గొన్నారు.

ఎటపాక : టీడీపి మండల అధ్యక్షులు బొల్లా

పేర్కొన్నారు. ఆదివారం ఎటపాక మండలం గన్నవరం సబ్ సెంటర్ లో పల్స్ పోలియో కార్యక్రమం లోటీడీపి మండల అధ్యక్షులు పాల్గొనీ ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు కార్యక్రమం చేపట్టిందన్నారు. పిల్లలకు పోలియో టీకాలను ఇప్పించడం ద్వారా వారి ఆరోగ్యం బాగుంటుందని, పిల్లల ఆరోగ్యం బాగుంతుందన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం, ఆశ కార్యకర్త పద్మ, అంగన్వాడీ కార్యకర్త వసంతాల కళావతి పాల్గొన్నారు.

ఎటపాక: నిండుజీవితానికి రెండు చుక్కలే బలమని ఎంపీటీసీ కంటే రాజు అన్నారు. ఆదివారం ఎటపాక మండలం గన్నవరం సబ్ సెంటర్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, ఏ ఎన్ ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్త వసంతాల కళావతి పాల్గొన్నారు.

చింతపల్లి : పల్స్ పోలియో ఆదివారాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద

బరడ పంచాయతీ లబ్బంగి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నకేశవ నాయుడు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా పోలియో చుక్కలు వేయడం శుభపరిణామం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కేదారి సతీష్, ఆశా కార్యకర్త దేముడమ్మ, లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం : అల్లూరు జిల్లా, చింతూరు

మండలం, మోతుగూడె హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆదివారం పోలియో డ్రాప్స్ వేశారు. 98% 0నుండి 5 సంవత్సరాలలో పిల్లలకు డ్రాప్స్ వేసామని, మోతుగూడెం మార్కెట్ సెంటర్ మరియు ఏపీ జెన్కో ఆసుపత్రి వద్ద ఈ పోలియో చుక్కలు వేశామని రెండు చుక్కలు జీవితాంతం ఆరోగ్యం కాపాడు తుందని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.

విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర-చింతూరు : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతూరు డివిజన్లో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో ఉన్న10,710 మంది 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు గాను, 10,848 మందికి (అనగా ప్రక్క రాష్ట్రాల పిల్లలకు, పేరంటాలపల్లి యాత్రికులు, మోతుగూడెం సంత,కొన్ని రకాల ఫంక్షన్ కు వచ్చిన వారితో,ఇతర సంచార జాతులను కలిపి) పోలియో చుక్కలు వేయడం జరిగిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో పుల్లయ్య తెలిపారు. మొత్తం మీద 101% సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 731 వైల్స్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు. డివిజన్లో ఈ కార్యక్రమాన్ని ఎఎస్పి బి.హేమంత్, స్థానిక ఎంపీపీ స్కూలు ఎర్రంపేట నందు ప్రారంభించినారు. అదేవిధంగా అన్ని మండలాలలో స్తానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమం విజయవంతమయ్యేందుకు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో తులసి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పి.పుల్లయ్య, నాలుగు మండలాల్లో ఉన్నటువంటి వైద్యాధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు, ఎంఈఓలు, వైద్య సిబ్బంది, ఆశలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్ అందరికీ అభినందనలు తెలియజేసినారు. అదేవిధంగా సోమ, మంగళవారం నిర్వహించబోవు ఇంటింటి సందర్శన కార్యక్రమంలో ఇంకా ఎవరైనా పిల్లలు వ్యాక్సిన్ వేయకుంటే గుర్తించి వారికి కూడా వ్యాక్సిన్ వేయించి పూర్తిస్థాయిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం జరుగుతుందనీ తెలియచేసారు.

మినుములురు పిహెచ్‌సీని ఎంపీ ఆకస్మిక తనిఖీ

ఫాల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజరాణి ఆకస్మికంగా తనిఖి చేశారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మినుములూరులో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్హులైన 0-5 సంవత్సరాల 1,29,959 మంది చిన్నారులను లక్ష్యంగా వ్యాక్సీన్ వేయవలసి ఉండగా ఆదివారం పోలియో బుత్ కేంద్రంలో 1,12,839 మంది చిన్నారులకు మొదటి రోజు పోలియో చుక్కలు అందించడం జరిగిందని, ఇతర కారణాల వలన పోలియో చుక్కలు పొందని చిన్నరులకు నేడు, రేపు అనగా సోమవారం, మంగళవారాలు 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వార పోలియో చుక్కలు అందించి వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డా.వి.సాయిశ్రీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి

విశాలాంధ్ర-జీకె వీధి : మండలంలోని రింతాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మఠం ఝాన్సీ అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతిచెందింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం ఆమె మృతిచెందినట్లు సహజ ఉపాధ్యాయులు తెలిపారు. ఝాన్సీ స్వగ్రామమైన పెదబయలు మండలం రూఢకోట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలిపారు. ఆమె మృతిపై విద్యాశాఖ అధికారులు గోవింద పడాల్, రామన్న, తోటి ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్ మొట్టడం శరభన్నదొర పలువురు సంతాపం తెలిపారు.

ప్రజలతో మమేకంతోనే మార్పు సాధ్యం : అరకు సిఐ హిమగిరి

విశాలాంధ్ర-దుంబిగుడ : ప్రజలతో మమేకంతోనే సమాజంలో మార్పు సాధ్యమని అరకు సీఐ హిమగిరి అన్నారు. స్థానిక ఎస్సై పాపి నాయుడు బదిలీ కార్యక్రమంలోఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు మార్గంలో నడిచే వారిని సన్మార్గంలో నడిపించాలంటే వారితో మమేకంగా ఉండి మార్పు తీసుకురావచ్చు అన్నారు. అనేకమంది అవగాహన లేక అనేక చెడు మార్గాలకు నడిచి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరిని సన్మార్గంలో నడిపించేందుకు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అని చెప్పారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే మార్పు సాధ్యమని చెప్పారు. అనంతరం స్థానిక ఎస్సై పాపి నాయుడు ఏడాది పాటు విధులు నిర్వర్తించి బదిలీపై పాడేరుకు వెళ్లారని చెప్పారు. ఎస్సై పాపి నాయుడు అందించిన సేవలపై ఆయన అభినందించి, ఎస్ఐ పాపి నాయుడుకు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి దుస్సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి జన్మదినం మనందరికీ పర్వదినం

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, హాలియా రాణి, కృష్ణారావు

విశాలాంధ్ర-చింతపల్లి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం మనందరికీ పర్వదినమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియారాణి రైతు విభాగం కార్యదర్శి భూసరి క ృషా?రావు అన్నారు. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విద్యార్థినులతో కలసి ఆదివారం వారు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం మనందరికీ పర్వదినమన్నారు. ఆయన పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. చదువుకునే పిల్లలకు అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థి దశలో ఉన్న ప్రతి నిరుపేద పిల్లలకు చదువుకునే అవకాశం కల్పించిన మహానుభావుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాగిన గంగన్న పడాల్, వేమలపూడి పరమేష్ మెడికల్ బోర్డు మెంబర్ ఈశ్వరరావు, పసుపులేటి సోమేశ్, నరేష్, గోపాల్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

ఆవిష్కృతానికి సిద్ధమైన అల్లూరి నిలువెత్తు విగ్రహం

విశాలాంధ్ర-చింతపల్లి : అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసేందుకు చేస్తున్న పనులలో భాగంగా తయారు చేయించిన విగ్రహం శనివారం చింతపల్లి చేరింది. 500 కిలోలకు పై చిలుకు బరువు గల ఈ విగ్రహాన్ని వాహనం నుండి దించి నిలబెట్టేందుకు స్థానిక యువత, పలువురు పాత్రికేయులు, కొంతమంది గ్రామస్తులు కలిసి విగ్రహాన్ని నిలబెట్టేందుకు కృషి చేశారు. ఈ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు త్వరలోనే ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా చింతపల్లి మండలం మాజీ అధ్యక్షుడు మోరి రవి, టిడిపి నాయకుడు ఏనుగుల సత్యనారాయణ, పాత్రికేయులు దేశెట్టి సత్యనారాయణ (సతీష్), బండారు చిట్టిబాబు, షేక్ ఖాసిం వల్లి, యువకులు ఇందుగ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు ఫారెస్ట్ అధికారుల కనుసన్నల్లోనే రంగురాళ్ల తవ్వకాలు

మండిపడ్డ జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు కొండలరావు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని సిగినాపల్లి కొండపైన రంగురాళ్ల క్వారీ తవ్వకాల ఆరోపణలపై అటవీ శాఖ అధికారుల వైఫల్యం పూర్తిస్థాయిలో కనిపిస్తుందని అటవీశాఖ నిర్లక్ష్యంతోనే తవ్వకాలు జరుగుతున్నాయని దీనిని ఆసరాగా తీసుకొని వైఎస్ఆర్సిపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని జీ.కే వీధి తెదేపా మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు మండిపడ్డారు.ఫారెస్ట్ అధికారులు వైసిపి నాయకులు చేతుల కలిపి తవ్వకాలు జరుగుతున్నాయని ఇలా మరో మారు సిగినాపల్లి క్వారీ తవ్వకాలు జరిగితే ఫారెస్ట్ అధికారులపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకు వెళ్తామని పొత్తూరు కొండలరావు హెచ్చరించారు.ఈ రంగురాళ్ల త్రవ్వకాలలో వ్యాపారులు అధికారులు అందరూ బానే బాగానే ఉన్నా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలను రంగురాళ్ల వ్యాపారులు క్వారీ త్రవ్వకాలకు చేపట్టేందుకు ప్రోత్సహించి గిరిజనులకు బలి పశువులను చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఈ త్రవ్వకల విషయంలో వైసీపీ నేతలు అధికార ప్రభుత్వం పై వైఎస్ఆర్సిపి చింతపల్లి మండల జెడ్పిటిసి పోతురాజు బాలయ్య స్పష్టత లేకుండా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,రంగురాళ్ల త్రవ్వకాలలో వైసీపీ నాయకులు ఉన్నందునే తప్పుని కప్పిపుచ్చుకోవడం కోసం కూటమి ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఇలాంటి చౌకబారు మాటలు చేయడం వైసిపి నాయకులు కే చెల్లిందన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,సభాపతి అయ్యన్నపాత్రుడు మీద వైసిపి నాయకులు చేసిన వాక్యాలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన అన్నారు.

గిరిజనుల స్వచ్ఛంద శ్రమదానం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలానికి మారుమూల పెదకొట పంచాయతీ పరిధి తోంకోట మట్టి రోడ్డు పనులు గిరిజనులు స్వచ్ఛందంగా శ్రమధానం పనులు చేపడుతూ గోతులుగా ఏర్పడిన మట్టి రోడ్డును పూడ్చి వేసే పనులు కార్యక్రమం చేపట్టారు. మండలంలోని గత రెండు మూడు దఫాలుగా సంభవించిన పలు తుపానుల కారణంగా మట్టి రోడ్డు అంతా గోతులు మోయంగా ఏర్పడడమే కాకుండా రాళ్లు తేలి కాలినడకన. బైక్ ఇతర 108 అంబులెన్స్ వంటి వాహనాలు తిరుగలేని అయ్యా నియమైనా పరిస్థితి నెలకొందాని దీనితో ఆ గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు ఇంటింటా పారా. తట్ట .బుట్ట. గున్న పాలు. చేతన పట్టుకుని తమ రోడ్డు తామే బాబు చేయాలన్న ద ృడ సంకల్ప లక్ష్యంతో మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఇది ఇలా ఉన్నప్పటికీ గత ఏడాది క్రితం పెద్దకోట పంచాయతీ పరిధి ఆ గ్రామంలో పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల .పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ డోలిరహిత రాష్ట్రం అడవి తల్లి బాట పథకంతో మారుమూల గిరిజన గ్రామాలు శాశ్వత తారు రోడ్లు ఏర్పాట్లు చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వాగ్దానాలు చేశార తప్ప పంచాయతీ గ్రామాలకు కనీస రోడ్డు మౌలిక జిసతి సమస్యలు పరిష్కారమైన దాఖలు లేదని ఆ గ్రామానికి పాగురు వెంకట్ కె.దేముడు, పి.నారయణరావు, పి.కర్రన్న ఆవేదన వ్యక్తం చేశారు. హుకుంపేట మండలం దుర్గం పంచాయతీ సరసపాడు గ్రామం నుండి తోంకోట గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లు నాలుగు కిలోమీటర్లు ఉందని అయితే గత మూడు ఏళ్ల క్రితం ప్రభుత్వం మట్టి రోడ్డు పనులు చేపట్టడంతో తుఫాన్ కారణంగా పూర్తిగా రోడ్డు కోతకు గురై గోతులు ఏర్పడి రాళ్లు తేలడంతో కాలినడకన లేదా దివ్ చక్ర ఇతర వాహనాలు తిరగలేని దయనీయమైన ఏమైనా పరిస్థితి ఏర్పడిందని. అంతే కాకుండా జనవరి 4వ తేదీన తోంకోట శ్రీశ్రీ .బైరం మూర్తి పంచ పాండవుల మహోత్సవ జాతర అంగర వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో వేలాది మంది భక్తులు దర్శనానికి విచ్చేస్తుంటారని అందులో ద ృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శాశ్వత బీటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే ఈ రోడ్డు మరమ్మతు పనులు చేపటడం జరిగిందని వారు అన్నారు. ఇప్పటికైనా సరే ప్రభుత్వం తక్షణమే స్పందించి పూర్తిస్థాయి రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా సురేష్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని ఆదివారం నూతన ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సై సురేష్ పాడేరు డివిజన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై దుంబ్రిగూడ మండలంలో వచ్చారు. దుంబ్రిగూడ మండలంలో విధులు చేపట్టిన ఎస్సై పాపి నాయుడు పాడేరు డివిజన్ లో బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు చేపట్టిన ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఎటువంటి సమస్య తలెత్తకుండా నా వంతు క ృషి చేస్తానని చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు మండల ప్రజలు తప్పనిసరిగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన ద ృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోండి : నారా భువనేశ్వరి

రంపచోడవరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మెనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పర్యటన

గిరిజన సంప్రదాయం ప్రకారం కొమ్ము నృత్యంతో ఘన స్వాగతం పలికిన ఆదివాసీలు

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం వైటీసీ ఆవరణలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పటల్ సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నారా భువనేశ్వరి ప్రారంభించారు. ముందుగా సీతపల్లి బాపనమ్మ అమ్మవారిని దర్శనం చేసుకొన్నారు. అనంతరం వైటీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల నుండి పుట్టిన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను కాలానుగుణంగా ప్రజా అవసరాల మేరకు ముందుకు నడిపిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లో 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలుఅందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆశాజనకంగా ముందుకెళ్తోందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ఈ ట్రస్ట్ని 29 సంవత్సరాల క్రితం ప్రారంభించారన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యం తో ఈ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నానని పేర్కొన్నారు. దీని ద్వారా కేవలం వైద్య సేవలే కాకుండా విద్యా, మహిళా సాధికారతకు ఆలోచనలు చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగాగిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వానికి రికమెండ్ చేస్తామని పేర్కొన్నారు.ఇది కేవలం మా ద్వారానే కాకుండా ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోఇప్పటి వరకు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 మెడికల్ క్యాంపులు నిర్వహించా మన్నారు.ఈ శిబిరాల ద్వారా ఇప్పటికి 22.64 లక్షల మంది వైద్య సేవలు పొందినట్లు పేర్కొన్నారు.వారికి గాను రూ.22.97 కోట్ల విలువైన మందులను ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. దీనిని మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందించామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను చదివిస్తున్నామని ఇప్పటికి 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతూ యూనిఫాం అందిచటం జరిగిందన్నారు. పేద పిల్లకు ఇప్పటివరకూ రూ.3.50 కోట్లు ఉపకార వేతనాలు అందించా మన్నారు. మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు అందించినట్లు తెలిపారు. ఇదంతా ప్రజలు, దాతల సహకారంతోనే సాధ్యమైందన్నారు. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందు కొస్తున్నారన్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారని అలాంటి దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరంకు చెందిన కందుల సాయి దంపతులు ఎన్టీఆర్ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళం భువనేశ్వరి అందజేశారు. కందుల సాయి దంపతులకు భువనేశ్వరి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలో ఎక్కువగా సికిల్ సెల్ ఎనీమియా ప్రభాలుతుందని దాని పై ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రత్యేక ద ృష్టి పెట్టాలని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరిని కోరారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జ్ఞాపకాలు మా ఏజెన్సీలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆయన చేసిన సంస్కరణలు, సంక్షేమ పథకాలైన జీడి మామిడి తోటలు, కూడు, గూడు, నీడ అనే నినాదం ఆయన చేసిన సంక్షేమ పథకాలు నేటికీ మా గిరిజన ప్రజల ఆర్థిక అభివ ృద్ధి కి తోడ్పాటు గా నిలుస్తున్నాయని అలాగే ఆయన మా మన్యంలో ఒక రాత్రి నులక మంచం పై నిద్ర చేసిన ఘట్టం నేటికీ మరపురాని సంఘటన అని కొనియాడారు. ఆయన ఆశయాలు మేరకు మేమంతా పని చేస్తున్నామని అన్నారు. ఏజెన్సీలో ఎక్కువగా సికిల్ సెల్ ఎనీమియా ఎక్కువగా ఉందన్నారు. ఆయా రోగులకు ఎక్కువగా రక్తం అవసరం అవుతునందని దానికి అనుగునంగా రంపచోడవరం కేంద్రంగా ఇక్కడ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తనిధి బ్యాంకు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ అందరు ఆరోగ్యం గా ఉండాలన్న మంచి సంకల్పంతో చేస్తున్న సేవలు పై క్షుణ?ంగా వివరించారు. దానిని చాలా మంచిగా ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దానిని ముందుకు తీసుకు వెళ్తున్న విధానాలను కొనియాడారు. అలాగే ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, స్థానిక గిరిజనులతో నూరు శాతం ఉద్యోగాలు ఇలా గిరిజన ప్రజల కోసం ఎంతో మంచి చేసినట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ గతంలో వరదలు సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అందించిన సేవలు మరువలేమన్నారు. భువనేశ్వరి గతంలో మన వరద ప్రాంతాల్లో జరిగిన నష్ట నివారణ చర్యల్లో ఒక తల్లిలాగా ఆదరించినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత,. ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏ ఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండలపార్టీ అధ్యక్షులుపి. అనంత మోహన్, జె. వెంకటరమణ, పల్లాల వెంకటరెడ్డి, పి.కాంతారెడ్డి, పుల్లయ్య, షాజహాన్, బొర్రా నరేష్, జీ.చంటిబాబు, జీ.శేషుకుమార్, సొసైటీ చైర్మన్ లు బి. హరిబాబు, పి.అర్జున్, కేశవ్, సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, కనిగిరి రాంబాబు, సలాది బాపిరాజు, గణజాల తాతారావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్నదొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్నదొర, మాజీ ఎంపీపీ ప్రభ, బుల్లియమ్మ, సత్యవేణి,క్లస్టర్ ఇంచార్జి సింహాచలం, సిద్దా వెంకన్న దొర, అధిక సంఖ్యలో రోగులు కూటమి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జెర్రిల గ్రామ పంచాయతీ విభజనకు 13 గ్రామాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జెర్రీల గ్రామపంచాయతీ 26 గ్రామాలకు సంబంధించి 13 గ్రామాలు జే.రాళ్లగేడ్డ రెవెన్యూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయుట గురించి రాళ్లగడ్డ, చింతలవాడ, కొండపల్లి, డబ్బగొంది, కొంద్రుపల్లి, గిల్లగొంది, పెద్దరు గొంది, గడిమామిడి, కన్నెర శిల్ప, గునుకురాయి,తిరగల్ల మామిడి, అసంపల్లి బోడలగుంది, పులిగొంది గ్రామల ప్రజలు 1350 మంది జనాభాతో జే.రాళ్లగడ్డ నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి తీర్మానం చేసి ప్రతిపాదనలు సిద్ధం చేశామని జెర్రిల పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సర్పంచ్,కూటమి నాయకులు పోత్తూరు విష్ణుమూర్తి చిక్కుడు అశోక్, రీమల బుజ్జిబాబు, ముర్ల సంతోష్ వార్డు మెంబర్లు పిసా సభ్యులు వైసిపి నాయకులు జోబ స్వామినాథం 13 గ్రామాలకు సంబంధించిన గ్రామల ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి నందు అంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను వైఎస్సార్ విగ్రహం వద్ద మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘసంగా నిర్వహించారు. కేకు కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని మరల ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనమందరం చూడాలని, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన అనేక సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త పట్టుదలతో పనిచేసి 2029 వ సంవత్సరంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో మన జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పిట్ట రామారావు బంధం విజయలక్ష్మి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఐటీఐ విభాగం అధ్యక్షులు ముత్యాల గౌతమ్ ప్రభాకర్, సీమల కాంతారావు మోడం నరేష్ సుమన్, బొర్రా రామారావు, ముత్యాల జయరాజ్ పలివెల పవన సాయి చీమల భవాని శంకర్ చింటూ మడ కం కన్నయ్య రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ చొక్కనపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ : మండల కేంద్రంలోని వైసీపీ మండల అధ్యక్షుడు పరశురాం ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ఆయన చేసిన సేవలు పై పలువురు మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : వైసిపి అధినేత వైఎస్ జగన్ పుట్టినరోజుని వైసిపి శ్రేణులు రాజవొమ్మంగిలో ఘనంగా జరిపాయి. ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో కేక్ కట్‌చేసి జగన్‌కు పుట్టినరోజు శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను, ప్రజలు ఇప్పటికి గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సింగిరెడ్డి రామకృష్ణ, వైసీపీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు : నవరత్నాల సృష్టికర్త ప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా పాడేరు శాసనస భ్యులు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఎంపీ డా"గుమ్మ తనూజ రాణి మాజీ శాసన శాసన సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నాయకులు అందరు పాల్గొని ముందుగా ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి, బాల సదనం

ఆశ్రమంలో విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకుని విద్యార్థులు జగనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులతో కలిసి ఘనంగా కేక్ కటింగ్ చేసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియా ముందు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా పరిపాలించి ఆంధ్రా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి మంచి పరిపాలన అందించారన్నారు.మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మళ్లీ రాష్ట్ర ప్రజలు ఆశీసులతో దేవుడు దయతో మళ్లీ రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ దేవుణి? కోరుకుంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు,నాయకులు చెట్టి వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలీ వర ప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి సర్పంచులు :- చిట్టిబాబు, వనుగు బసవన్న దొరా గొల్లోరి నీలకంఠం సోమెలి లక్ష్మణ రావు,నాయకులు కోడా సుశీల, డి పి రాంబాబు, మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి, ఎంపీటీసీలు లకే రామకృష్ణపాత్రుడు, గిడ్డి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వంతాల నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, నాయకులు కిల్లు కోటిబాబు, లకే రత్నాబాయి, భూర మహేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదినోత్సవాన్ని చింతపల్లిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గణబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం చెంత ఎంపీపీ, జడ్పిటిసి ల కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన జగనన్న

జన్మదినం కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత లు మండలంలోని అన్ని పంచాయతీల వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పార్టీ శ్రేణులకే గాక, ఆయన పరిపాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరికి పండుగ దినం అన్నారు. చిన్నారుల, నుంచి వ ృద్ధుల వరకు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అటువంటి నేత జన్మదినోత్సవాన్ని మన చేతుల మీదుగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. జగనన్నకు బహుమతిగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసిన అవసరం పార్టీలోని ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బెన్ని బాబు, సర్పంచ్ లు సలిమిత్తి లక్ష్మయ్య, గెమ్మెల లలిత, గెమ్మెల రమణమ్మ, లోతా పండయ్య , వార్డు సభ్యుడు బోండా సింహాచలం, మాజీ మండలాధ్యక్షుడు మోర రవి, లంబసింగి మాజీ సర్పంచ్ రఘునాథ్, నాయకుడు రావుల నూకరాజు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండల

కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ కొండా జాకబ్, జడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వ ృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి మరింత అవసరమని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు త్వరలోనే నెరవేరే రోజులు వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి. గంగరాజు, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్, యూత్ అధ్యక్షులు ఎస్. సునీల్ కిషోర్ రెడ్డి, సుబ్బారెడ్డి, దూడ బ్రహ్మాజీ, ప్రభుదాస్, షమ్మీ, సంజయ్, బి. వెంకటరావు, సురేష్ తదితర నాయకులు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చిన్నారులకు అంగవైకల్యం దరి చేరకుండా పోలియో చుక్కలు

జడ్పిటిసి బాలయ్య, ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూష దేవి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పాంగి గణబాబు, ఈసందరరేగా వారు మాట్లాడుతూ తమ పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలనీ, పోలియో చుక్కలు వేయడం వలన ఎటువంటి అంగవైకల్యం లేకుండా పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారనీ తెలిపారు. పోలియో ఆదివారం పేరిట నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో దేశమంతా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాబట్టి తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందరరేగా వారు కోరారు.

మారేడుమిల్లి : మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం 95 శాతం లక్ష్య సాధనతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో భాగంగా మారేడుమిల్లి పిహెచ్‌సీ పరిధిలోని ఐదు సబ్ సెంటర్ల పరిధిలో మొత్తం తొమ్మిది పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు మొత్తం 1119 మంది ఉండగా, అందులో 1105 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆరోగ్య అధికారులు తెలిపారు. మిగిలిన పిల్లలను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయేందుకు ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దినేష్ వర్మ, జెడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు సిహెచ్‌ఓ శకుంతల, హెచ్‌వి సత్యవతి, సబ్ సెంటర్ సిహెచ్‌ఓలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణానికి చెందిన వల్లంపాటి స్వరూప్ కుమార్ 9వ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం స్వర్గధామంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.పార్వతీపురం పట్టణ స్వర్గధామాన్ని గౌరీ శంకర్‌తో కలిసి వల్లపాటి స్వరూప్ కుమార్ అన్ని విధాల అభివృద్ధి చేశారు. స్వర్గధామంలో రోడ్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో స్వరూప్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని సంకా గౌరీశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పాల్గొని పలువురు పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్వీఎస్ కుమార్

అధ్యక్షునిగా రెడ్డి సత్యారావు ఏకగ్రీవం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి మహాసభ శనివారం స్థానిక రైతు బజార్ సమీపంలో గల రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగాయి. ఈ సమావేశానికి అతిధులుగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నిర్మాణ బాధ్యులు పి. కామేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఉమ్మడి జిల్లా నాయకులు బుగత అశోక్, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు హాజరయ్యారు. భవిష్యత్తు పోరాటాల కోసం మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షునిగా సింహాద్రి దుర్గారావు, జిల్లా అధ్యక్షునిగా రెడ్డి సత్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్వీఎస్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఆర్. దుర్గాప్రసాద్, గంటా మోహన్‌రావు, ఎ. కుమారమ్మ, కార్యదర్శులుగా బలగ రాధ, జి. కావ్య, నిమ్మక ప్రసాద్, సంచాన శంకర్, కార్యవర్గ సభ్యులుగా ఎం. చంద్రమౌళి, ఆర్. ఫకీరు, కుమారస్వామి, జె. నూకరాజు, కమలమ్మ, రౌతు దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావు లను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం జిల్లాలోని అన్ని రంగాల కార్మికుల కోసం, వారి న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తుందని నాయకులు తెలిపారు.

సమాజ ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : సమాజ ఎదుగుదలకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక శాసనసభ్యులు బోనెల. విజయచంద్ర అన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయులందరూ తెలుగుదేశం కుటుంబ సభ్యులేనని, వారికి ఎల్లవేళలా పార్టీ పరంగాను వ్యక్తిగతంగాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు.నారా లోకేష్ చేపడుతున్న కార్యక్రమాలతో ఏపీ విద్యాశాఖ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి నారా లోకేష్ సాహసోపేత నిర?యం తీసుకున్నారని తెలిపారు.జిల్లాలో ఉపాధ్యాయులను కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన పార్వతిపురం జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యవర్గ సభ్యులను సన్మానించి సమాజం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు తేజోవతి, ఉపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు,ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కురుపాం పరిసరాల్లో అడవి ఏనుగులు హల్చల్

విశాలాంధ్ర-కురుపాం : గత కొద్ది రోజులుగా కురుపాం పరిశరగ్రామాల్లో సంచరిస్తున్న అడవి ఏనుగుల గుంపు ఆదివారం కురుపాం పంచాయతీ శివన్నపేట ,పాత కురుపాం లకు చేరుకున్నాయి. తోటల్లో తిరుగుతున్న ఏనుగులు ఒక్క సారి సోమసాగరం వద్దకు చేరటం తో ప్రజలు తండోపతండాలుగా ఏనుగులు చూసేందుకు ఉత్సాహం చూపించారు. రైతులు తమ పంటలు చేతికి అందివచ్చిన సమయంలో ఏనుగులు నాశనము చేయడం ఆందోళన కు గురయ్యారు. అనంతరం కురుపాం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కురుపాం-పార్వతీ పురం ప్రధాన రహదారి పైకి చేరుకునీ వాహనాలు రాకపోకలు కు అంతరాయం కలిగించాయి. అటవీశాఖ సిబ్బంది ఎలాంటి దుశ్చంఘటన చేయకుండా ఏనుగుల గుంపు ను పర్యవేక్షణ చేశారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు.

తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

- జిల్లాలో 905 బూత్‌లు, 42 మొబైల్ టీమ్‌ల ఏర్పాటు
- మిగిలిన వారికి రేపు ఇంటింటికీ వెళ్లి చుక్కల పంపిణీ
- జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం అత్యంత వేగంగా కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సున్నా నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. పార్వతీపురం డా. డివిఎంఎం మునిసివల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 905 పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకూడదనే లక్ష్యంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల కోసం బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల వంటి రద్దీ ప్రాంతాల్లో 19 ట్రాన్సిట్ పాయింట్లను, మారుమూల ప్రాంతాల కోసం 42 మొబైల్ టీమ్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి బూత్‌లోనూ నలుగురు చొప్పున సిబ్బంది విధులు నిర్వహిస్తూ, డేటా ఎంట్రీ, చుక్కల పంపిణీని పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమ విజయం కోసం ఐసిడిఎస్, డి.ఆర్.డి.ఎ, విద్యా, విద్యుత్ శాఖలను సమన్వయం చేస్తూ జిల్లా యంత్రాంగం ముందుకెళ్తోందన్నారు. ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలతో బూత్‌లకు తరలివచ్చారన్నారు. మధ్యాహ్నంకే సుమారు 20 శాతం మంది పిల్లలకు చుక్కల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. సాయంత్రం వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగనుంది. కేంద్రాలకు రాలేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఆదివారం చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల కోసం సోమవారం, మంగళవారం ఆరోగ్య సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారని, ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి అక్కడే పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేశారు. ప్రతి తల్లితండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, జిల్లాను పోలియో రహితంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో విద్యా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆశా, అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-సాలూరు : అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంఎవయసు ఉన్న పిల్లలకు రెండు చుక్కల పోలియో మందు వేయడం వల్ల భవిష్యత్తులో వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉండదని రాష్ట్ర గిరిజన మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం సాలూరు మున్సిపల్ హైస్కూల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల మందు పంపిణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 905 పోలియో చుక్కల మందు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుక్కల మందు పంపిణి కోసం 3600 మంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 99,507 మంది పిల్లలకు పోలియో చుక్కల మందును వేస్తున్నామని తెలిపారు. పోలియో రహిత సమాజన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈరోజు ప్రతీ పల్లెలు, గ్రామాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలోను అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల సహాయంతో ప్రతీ సెంటర్లలోను చుక్కల మందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుక్కల మందు పంపిణి కార్యక్రమం విమానాశ్రయం, గుడులు, బడులు, బజార్ల వద్ద కూడా ఏర్పాటు చేశామని, ప్రతీ సెంటర్ వద్దకు తల్లిదండ్రులు తమ 5 సంఎల లోపు పిల్లలను తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో మందును వేయించాల్సిన బాధ్యత ఉందన్నారు. వారం రోజుల నుండి అధికారులు పల్స్ పోలియో చుక్కల మందు పంపిణిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, అంతే బాధ్యతగా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పోలియో మందును వేయించాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో గతంలో యోగా డే ను జరుపుకున్నామని గుర్తు చేశారు. సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేసుకున్నామని, త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పిల్లలందరూ పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.భాస్కర రావు, డిఐఓ విజయ మోహన్, ఎస్ఎల్ఆర్ ప్రోగ్రాం అధికారి శివ కుమార్,పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి,నాయకులు కూనిశెట్టి భీమారావు,తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల

కేంద్రంలోని గ్రంథాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. అనంతరం మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో కీలకమని, పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులతో మాట్లాడిన ఎమ్మెల్యే , పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని గుర్తు చేస్తూ, పల్స్ పోలియో కార్యక్రమం కేవలం వైద్య కార్యక్రమమే కాకుండా దేశ భవిష్యత్తును కాపాడే ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.డి.ఓ కెవిఎస్ పద్మావతి, ఎంపీడీవో ఐ వి లక్ష్మి, వైద్యులు బుద్దేశ్వరరావు, అభిలాష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు రామారావు, చిన్న, రాజేష్, జానకి, రామారావు, హితీష్ కుమార్, మన్మధ , దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

బెలగాం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదివారం ఉదయం ప్రారంభించారు. పలువురు పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. తల్లిదండ్రులతో మాట్లాడి పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ప్రజలు ఉండే దేశం సంపన్న దేశంగా సాగుతుందని పేర్కొన్నారు. దేశంలో పోలియోను దాదాపు పూర్తిగా తొలగించారని, ఇంకా ఏవైనా మిగిలి ఉంటే వాటిని కూడా తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయని వెల్లడించారు. రెండు చుక్కలు చాలు అనే నినాదంతో దేశంలో పోలియోను తరిమేసామని చెప్పారు. ఇది కేవలం పల్స్ పోలియో మాత్రమే కాదు భారతదేశ నిర్మాణం అని స్పష్టం చేశారు. చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉంటే ఆ దేశ జిడిపి ఘనంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని పెదఅంకలాం గ్రామంలో మండల ఎంపీపీ అధ్యక్షురాలు బలగ రవణమ్మ పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. 0నుండి 5 ఏళ్లలోపు గల పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు. లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ మామిడి బాబ్జి పోలియో చుక్కలను వేశారు. పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొని పోలియో చుక్కలు వేయించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని వైద్యులు ఉషారాణి పావని శ్రీకాంత్‌లు తెలిపారు.

మితిమీరుతున్న మంత్రి అనుచరుల ఆగడాలు

- వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక వారందరిపై చర్యలు తీసుకుంటాం
- జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : మంత్రి సంధ్యారాణి అనుచరుల ఆగడాలకు అంతే లేకుండా పోతుందని వారందరిపై వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక చర్యలు తీసుకుంటామని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. ఆదివారం స్థానిక బోసుబొమ్మ జంక్షన్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు,నాయకుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.పేదలకు దుప్పట్లు, చీరలను పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజును పేదల సంక్షేమ దినంగా చెప్పుకోవాలన్నారు. 2019-24 మధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంక్షేమపథకాలను రూపొందించి వాటి ఫలాలను ప్రజలకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఫీజు రీఎంబార్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలలు, ఆసుపత్రులలో నాణ్యమైన విద్య,వైద్యం అందడం లేదన్నారు.కూటమి ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో వైసీపీ విజయం సాధించాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. పద్దెమిని సంవత్సరాల పాటు సాలూరు ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పటికీ తన అనుచరులు కానీ,వ్యక్తిగత సిబ్బంది కానీ ఏనాడు వివాదాల జోలికి పోలేదన్నారు.మంత్రి సంధ్యారాణి అనుచరులు,సిబ్బంది మాత్రం కూటమి అధికారం చేపట్టిన ఏడాదిన్నర కాలంలోనే వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారన్నారు. సాలూరు నియోజకవర్గం లో మునుపెన్నడూ లేని విష సంస్కృతికి తెరలేపుతున్నారన్నారు. వ్యక్తి గతంగా తాను ఎవరి జోలికి వెళ్ళలేదని అటువంటి తనపై కొంతమంది తెదేపా కార్యకర్తలు,నాయకులు సోషల్ మీడియా వేదికగా, బహిరంగ ప్రదేశాలలో దూషణ చేస్తున్నారని ఈ విధానం సరికాదన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక వీరందరిపై చర్యలు తీసుకోడానికి వెనకాడబోనన్నారు. రాజకీయాలలో హుందాతనం ఉండాలని, ప్రత్యర్థి పార్టీలు తీసుకుంటున్న విధాన పరమైన నిర?యాలలో విభేదాలు ఉండొచ్చు కానీ వ్యక్తిగత విమర్శలకు తావుండకూడదన్నారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, జిల్లా ప్రధానకార్యదర్శి దండి శ్రీనివాసరావు, కౌన్సిలర్ గిరిరఘు, రెడ్డి పద్మావతి, సర్పంచ్‌కు, ఎంపిటిసీలు, కార్యకర్తలు హాజరయ్యారు.

పారిశ్రామిక వేత్తలకు అండగా కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేస్తోంది

ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్

విశాలాంధ్ర-బెలగాం : దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఎఐటియుసి కృషి, పోరాట ఫలితమేనని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. శనివారం పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి మహాసభలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రైతు బజార్ సమీపంలో గల రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ ఉద్యోగుల సంఘ భవనంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నిర్మాణ బాధ్యులు పి. కామేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఉమ్మడి జిల్లా నాయకులు బుగత అశోక్ హాజరయ్యారు. సమావేశంలో రవీంద్ర నాథ్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, అందుకు కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాధ్యత ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నిర్మాణ బాధ్యులు పి. కామేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగత అశోక్ లు మాట్లాడుతూ ఎఐటియుసి 1920 అక్టోబర్ 31న స్థాపించిన నాటి నుండి నేటి వరకు జిల్లా, రాష్ట్ర, కేంద్ర నాయకుల సహకారంతో ఎన్నో పోరాటాలు చేసి, అనేక విజయాలు, కార్మికులకు సంబంధించిన హామీలను అమలు చేసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని సాధించేందుకు ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవిష్యత్తు పోరాటాల కోసం మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా సింహాద్రి దుర్గారావు, జిల్లా అధ్యక్షునిగా రెడ్డి సత్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్వీఎస్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఆర్. దుర్గాప్రసాద్, గంటా మోహన్ రావు, ఎ. కుమారమ్మ, కార్యదర్శులుగా బలగ రాధ, జి. కావ్య, నిమ్మక ప్రసాద్, సంచాన శంకర్, కార్యవర్గ సభ్యులుగా ఎం. చంద్రమౌళి, ఆర్. ఫకీరు, కుమారస్వామి, జె. నూకరాజు, కమలమ్మ, రౌతు దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావు లను ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం జిల్లాలోని అన్ని రంగాల కార్మికుల కోసం, వారి న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. సమావేశంలో ఎపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి. ప్రకాష్, పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు బి. రవికుమార్, కూరంగి గోపి నాయుడు, సింహాద్రి కిరణ్ కుమార్, అధిక సంఖ్యలో ఆసుపత్రి కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

రబీలో కూడా తప్పని యూరియా కష్టాలు

విశాలాంధ్ర, బలిజిపేట : యూరియా కష్టాలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయని బస్తా యూరియా కోసం గంటలు రోజులు తరబడి క్యూ లైన్లో నిరీక్షించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ లో యూరియా కోసం పడరాని పాట్లు పడ్డామని రబీ సీజన్లో కూడా తమకు కష్టాలు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పంటలకు తక్కువ మోతాదులో యూరియా అవసరమైన అందని పరిస్థితి నెలకొందని మండల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. నాయకులు అధికారుల ప్రకటనలకు వాస్తవ పరిస్థితులకు పొంతనలేదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో యూరియా మంజూరు కాకపోవడంతో యూరియా కోసం అనేక అవస్థలకు గురవుతున్నామని వారు తెలిపారు. గతంలో ఎప్పుడు లేని పరిస్థితి ఈ ఏడాది ఎదురవుతుందని ఆవేదన చెందుతున్నారు. బలిజిపేట మండలంలో ఈ ఏడాది రబిసిజన్లో సుమారు పదివేల ఎకరాల్లో మొక్కజొన్న అపరాలు వరి వేరుశెనగ వంటి పంటలను పండిస్తున్నారు. ఈ పంటలకు అవసరమైన ఎరువులు దొరక్క పోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలకు యూరియా వచ్చిన నాయకులు సిఫార్సు చేసిన వారికి అధిక మొత్తంలో అడ్డదారిన మళ్లించడంతో క్యూ లైన్ లో ఉన్న యూరియా దొరకని పరిస్థితి నెలకొందని మండలంలోని నారాయణపురం రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సక్రమంగా యూరియా అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొఠియాలో ఒడిషా రేషన్ కార్డుల పంపిణీ

- ప్రతీ కార్డుకి 5 కిలోల ఉచిత బియ్యం
- ఒడిషా ఆహార సరఫరా మంత్రి కృష్ణచంద్రపాత్రో

విశాలాంధ్ర-సాలూరు : వివాదాస్పద ఏఓబీ సరిహద్దు అయిన కొఠియా పంచాయతీ కేంద్రంలో ఒడిషా రాష్ట్ర ఆహార సరఫరా మంత్రి కృష్ణచంద్ర పాత్రో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామంలోని ఉద్యోగులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసగించారు.కొఠియా గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి ఒడిషా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగా కొఠియా గ్రామాల ప్రజలందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నామన్నారు. అంతే కాకుండా ప్రతీ కార్డుకి 5కిలోల బియ్యం ఉచితంగా అందించేలా జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేశామన్నారు. కొఠియా పంచాయతీకి చెందిన 26 మంది నూతన లబ్ధిదారులకు మరియు నుగావ్ పంచాయతీకి చెందిన 9మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఎపి డాట్ జీవోవి డాట్ ఇన్) వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి 52వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలం మొండెంఖల్లులో వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ను కట్ చేసి స్వీట్లు, వృద్ధ మహిళలకు పండ్లు పంపిణి చేశారు. ఇంటికుప్పల రామకృషా?రావు హిమారిక నాగేశ్వరరావు రేవు సత్తిబాబు బిడ్డికి రాజయ్య నిమ్మల శేఖర్ బిడ్డిక బిడ్డిక సురేష్ బంటి హరిచంద్ర. ఆరిక రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18 నుండి 'భీమా సంకల్ప్ 2.0'

విశాలాంధ్ర-బెలగాం : చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు తపాల జీవిత బీమా స్పెషల్ డ్రైవ్ "భీమా సంకల్ప్ 2.0" రాష్ట్రంలో గల అన్ని పోస్ట్ ఆఫీసులలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పార్వతీపురం పోస్టల్ డివిజన్ పరిధిలో సుమారు 1.5 కోట్ల నూతన ఇన్సూరెన్స్ ప్రీమియం సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్వతీపురం డివిజనల్ పోస్టల్ సూపరెంటెండెంట్ రెడ్డి బాబూరావు అధ్యక్షతన పార్వతీపురం కలెక్టర్ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్పెషల్ డ్రైవ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోస్టల్ సిబ్బందికి సంతోష్ నేత (ఐపిఓఎస్) డైరెక్టర్ పోస్టల్ సర్వీసెస్, విజయవాడ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. రానున్న రోజులలో తపాలా శాఖ ఆదాయం పెంపొందించటానికి ఆయన తగు సూచనలు ఇచ్చి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పోస్టల్ డివిజన్ పరిధిలో గల ఇన్ స్పెక్టర్లు, అసిస్టెంట్ సూపరెంటెండెంట్ లు, పోస్ట్ మాస్టర్లు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మన్యంలో పర్యాటకుల సందడి

విశాలాంధ్ర-సీతంపేట: మన్యంలో ఆదివారం పర్యాటకులు పిక్నిక్ చేసుకుంటూ సందడి చేశారు. సీతంపేట మండల కేంద్రంలో ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్క్, మెట్టుగూడ జలపాతం, ఆడలి వ్యూ పాయింట్, సున్నపుగెడ్డ జలపాతం, జగతపల్లి వ్యూ పాయింట్, పర్యాటక ప్రదేశాలలో పర్యాటకులు సందర్శించి ఆటపాటలతో సందడి చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. మన్యం ప్రాంతంలో పర్యాటకులకు త్వరలో మరిన్ని పర్యాటక ప్రదేశాలను సిద్ధం చేయనున్నట్లు ఐటిడిఏ పీఓ స్వప్నల్ జగన్నాథ్ తెలిపారు.

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర -కురుపాం:ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి సూచించారు. ఆదివారం మండలంలోని నీలకంఠాపురం, మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలపై ఆరా

తీశారు. ఆసుపత్రుల్లోని గదులు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ధర్మలక్ష్మీపురంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కె.ఎం.కె. వల్లీ, నిహారికతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతివ్యవసాయ సాగును గణనీయంగా పెంచాలి

నార్త్ కోస్టల్ రీజనల్ థీమోటిక్ లీడ్ కె.ప్రకాష్

విశాలాంధ్ర -పార్వతీపురం: ప్రకృతి వ్యవసాయ సాగును జిల్లాలో గణనీయంగా పెంచాలని నార్త్ కోస్ట్ రీజనల్ థీమోటిక్ లీడ్ కె. ప్రకాశ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోనిపెన్షనరీ హెూమ్,ఏపీ ఎన్జీఓ భవనంలో సీతంపేట,భామిని, పాలకొండ మండలాలకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ముందుగా ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు ప్రకృతి వ్యవసాయంలో సార్వత్రిక సూత్రాలు, వివిధ రకాల పంటల నమూనాలు, పంటల మార్పిడి విధానం, ఆరు తడి పంటలు, పండ్ల తోటల్లో ఏ విధమైన అంతర పంటలు వేయడం వలన ప్రయోజనం కలుగుతుంది, మిశ్రమ పంటల వలన ఏవిధంగా మొక్కల వైవిధ్యం పెంపొందించడం జరుగుతుంది మొదలగునవి పూర్తి స్థాయిలో అవగాహన పరుచుకుని సొంతంగా ఆచరిస్తూ, తమకు సంబంధించిన రైతులతో ఈకార్యక్రమాలు చేయడం వలన రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించడంతోపాటు, నిరంతర పంటలునిరంతర ఆదాయంబినిరంతర ఆరోగ్యం సాధించడం జరుగుతుందన్నారు. ప్రకృతిని కూడా పరిరక్షించడం జరుగుతుందని, సకల జీవరాసులకు నిలయమైన భూమిని కూడా కాపాడుకోవడంతోపాటు సారవంతం చేసుకోవడం జరుగుతుందని అందుకు ప్రతికార్యకర్త కృతనిశ్చయంతో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలు చేయవలసిన బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగినది. శిక్షణలో నేర్చుకున్న అంశాలు తూచా తప్పకుండా పాటించడం వలన ప్రకృతి వ్యవసాయంలో పలు లాభాలు ఇటు వినియోగదారులు, అటు ఉత్పత్తిదారులు ప్రయోజనం పొందడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులకు పెట్టుబడులు తగ్గి దిగుబడులు తగ్గిపోవడానికి కారణం అవసరం ఉన్నా లేకపోయినా రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం మాత్రమేనని, అధిక ఎరువులు వాడకం వలన వలన భూమిలో సేంద్రీయ కర్బనం శాతం తగ్గిపోయిందని,నేల నిస్సారంగా తయార యిందని, రైతులకు పెట్టుబడులు పెరిగి ఆర్థికంగా కృంగిపోవడం జరుగుతుందని అందుకు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరిగి ఆరోగ్యాలు కాపాడుకోవడం జరుగుతుందన్నారు. నార్త్ కోస్టల్ టెక్నికల్ఆఫీసర్ జి.హేమసుందర్ మాట్లాడుతూ పూర్వం ఏకపంట విధానం ఆచరించడం వలన రైతులు ఆశించిన స్థాయిలో ఆర్థిక అభివృద్ధి సాధించలేకపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం పరిస్థితులలో మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక పద్ధతులను, రైతులు వారి యొక్క పంటలలో ఆచరించినచో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులుసాధించడానికిఆస్కారం కలుగుతుందన్నారు. దేశీవరి వంగడాలు ప్రతి రైతు తమకున్న విస్తీర్ణం 50సెంట్లయినా వేసుకోవాలని చెప్పటం జరిగింది. రీజనల్ పరిధిలోని అందరు రైతులు ఈవిధంగా చేసేటట్లు ప్రణాళిక చేయడం జరుగుతుందన్నారు. అందుకు కార్యకర్తలు కూడా ప్రముఖ పాత్ర పోషించవలసిన అవసరం

ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయప్రబంధుకులు యం. శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూప్రస్తుత రబి సీజన్లో పంట మార్పిడి విధానం ద్వారా అపరాలైన పెసలు, మినుములు, ఉలవలు, వేరుశనగ, సన్ఫ్లవర్, కొమ్ము సెనగ మొదలగు పంటలు వేసుకోవడం వల్ల భూమి సారవంతనం చెందడం జరుగుతుందన్నారు. పురుగులు తెగుళ్ళను తట్టుకునే శక్తి కలిగి ఉంటాయని తక్కువ పెట్టుబడితే ఎక్కువ దిగుబడులు సాధించడం జరుగుతుందని అందుకు ప్రతి రైతు తమకున్న పూర్తి స్థాయి విస్తీర్ణంలో అన్ని రకాల పంటలు వేయడం వలన పలు లాభాలు కలుగుతాయన్నారు. 365రోజులు భూమిని కప్పి ఉంచే విధానం మరియు లాభాల గురించి తెలుసుకోవాలని, ప్రకృతి వ్యవసాయంలో కూడా ప్రతి రోజు ఆదాయం పొందే విధంగా ప్రణాళిక చేసుకొని పంటలు పండించుకోవాలని, ప్రధాన పంటకు అయిన ఖర్చులు అంతర పంటలనుంచి ఆదాయం ఎలా పొందే మార్గాలను అన్వేషించి ఆచరించాలని, వర్షాధార భూములలో నిరంతరం పచ్చగా ఉండే విధముగాఎలా చేయాలనీ ,దేశీ వరి వంగడాలు వలన కలుగు లాభాలు, భూమి నీటి తేమను పట్టివుంచే విధానం, పంట మార్పిడి లాంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు, మాస్టర్ ట్రైనర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

డొంకాడ రామకృష్ణ, దత్తి లక్ష్మణరావును సత్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పార్వతీపురం : ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ అరకు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు పార్వతీపురంలో ఆదివారం పర్యటించారు. పార్వతీపురం వచ్చిన నాయకులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గారు పలువురు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈసందర్భంగా రామకృష్ణ లక్ష్మణరావులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర -సీతానగరం: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, శ్రీవేణుగోపాలస్వామి ఆలయాల్లో ధనుర్మాసపూజలలో బాగంగాగోదాదేవి పల్లకీ సేవలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు తెచ్చిన పూలతో స్వామివారినిఅలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకునేలా అర్చకులు శ్రీనివాసాచార్యులు చేశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగముగా నగర సంకీర్తన, మేలుకొలువు కార్యకార్యక్రమాలుతోపాటు పల్లకీ ఊరేగింపును భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు, టీటీడీ పారాయణకర్త శ్రీనివాసరావులు తెలిపారు. ఈధనుర్మాస ఉత్సవాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణభారతిలతో పాటు గోవింద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమం

పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర -సీతానగరం:మండలంలోని అప్పయ్యపేట

గ్రామంలో ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. 0నుండి 5 ఏళ్లలోపు గల పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు. పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్నిశాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొని పోలియో చుక్కలు వేయించారు. ఈకార్యక్రమంలోవైద్యసిబ్బందిపాల్గొన్నారు. సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని వైద్యులు ఉషారాణి పావని శ్రీకాంత్ లు తెలిపారు.

పల్స్ పోలియో చుక్కలు వేసిన వైద్యులు శ్రీకాంత్

సీతానగరం: మండలంలోని నిడగల్లు గ్రామంలో పెదంకాలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. 0నుండి 5 ఏళ్లలోపు గల పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు. పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్నిశాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొని పోలియో చుక్కలు వేయించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని వైద్యులు ఉషారాణి పావని శ్రీకాంత్ లు తెలిపారు.

పల్స్ పోలియో చుక్కలువేసిన బొమ్మినాయిని

సీతానగరం: మండలంలోని జోగంపేటగ్రామంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. 0నుండి 5 ఏళ్లలోపు గల పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలనితెలిపారు. ఈకార్యక్రమంలోవైద్యసిబ్బందిఅంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని వైద్యులు ఉషారాణి పావని శ్రీకాంత్ లు తెలిపారు.

జియ్యమ్మ వలస : మండలంలోని పెద బుడ్డిడి గ్రామ సర్పంచ్ సీమల సుజాత ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆమె కోరారు. ఈ రెండు పోలియో చుక్కలు వారి నిండు జీవితానికి భరోసా అని అన్నారు. మిగిలిన వారికి ఇంటింటి సర్వే చేసి సోమవారం కూడా వేయడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మేఘన (ఎంఎల్ హెచ్ పి ఎఫ్) అనసూయ ఆశా వర్కర్లు కర్రి శారద, నీలవేణి తదితరులు పాల్గొన్నారు



కురుపాం:కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కలు ప్రతి ఒక్క చిన్నారి కి వేయించాలని కురుపాం మేజర్ పంచాయతీ సర్పంచ్ గార్ల సుజాత అన్నారు. మంతిన వలస లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కలు కేంద్రం లో పిల్లలు కు చుక్కలు మందు వేశారు. ఈగొప్ప అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రావాడ రామభద్రపురం వైద్యులు డా.సుశ్మిత ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండు చుక్కలే చిన్నారుల పాలిట వరం ఐసిడిఎస్ పిడి కనకదుర్గ



బలిజిపేట:ఐదేళ్ల లోపు చిన్నారులకు వేసే రెండు పోలియో చుక్కలే వారి పాలిట వరమని తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ తెలిపారు ఆదివారం మండలంలోని వంతరంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా పీడీ కనకదుర్గ మాట్లాడుతూ పోలియో చుక్కలు తప్పనిసరిగా ఐదేళ్ల లోపు చిన్నారులకు వేసేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బలిజిపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి సూపర్వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి

బలిజిపేట:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు ఆదివారం మండలంలోని గలావల్లిలో పోలియో చుక్కలు కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు గుర్తించిన చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు అలాగే సోమ మంగళవారాల్లో ఇంటింటికి వెళ్లి కేంద్రాలకురాని చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియోకు అనూహ్య స్పందన లభించినట్లు తెలిపారు. ఈయన వెంటవైద్యాధికారులు రేవతి,రిషి కుమార్ తదితరులు ఉన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం:పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ వీరఘట్టం పీహెచ్ సి మరియు బిట్టి వాడ పీహెచ్ సి పరిధిలో ఎం రాజపురం గ్రామంలో పిల్లలకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగన్మోహన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీరఘట్టం వైద్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ ఎం సాయి కమార్, వీరఘట్టం టౌన్ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, ఉదయాన ఉదయభాస్కర్, బల్ల హరిబాబు, జనసేన జానీ, కూటమి నాయకులు, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్ హెచ్పి భార్గవి, హెల్త్ అసిస్టెంట్ సింహాచలం, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

సీతంపేట :మండల పరిధిలో వైద్య అధికారులు, అంగన్వాడి,ఆయా సిబ్బంది 0నుండి 5 సంవత్సరాలు వయసు గల చిన్న పిల్లలకు రెండు పోలియో చుక్కలను సిబ్బంది వేశారు. పోలియో చుక్కలు వేసుకోవడం ద్వారా పోలియో మహమ్మారి చాక్కుండా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు.

పల్స్ పోలియో చుక్కలు వేసిన వైద్యులు ఉషారాణి, పావనిలు

సీతానగరం: మండలంలోని చినబోగిలి గ్రామంలో సీతానగరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి పావనిలు పల్స్ పోలియో చుక్కలను వేసి ప్రారంభించారు. 0నుండి 5 ఏళ్లలోపు గల పిల్లలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకోవాలని తెలిపారు. పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్నిశాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొని పోలియో చుక్కలు వేయించారు. ఈకార్యక్రమంలోవైద్యసిబ్బందిపాల్గొన్నారు. సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని వైద్యులు ఉషారాణి పావని శ్రీకాంత్ లు, సిహెచ్ఓలు సూర్యనారాయణ ఎస్వీ రమణ, వైద్య సిబ్బంది తెలిపారు.

కాసాపేటలో పోలియో చుక్కలు వేసిన మాజీ సర్పంచ్

సీతానగరం: మండలంలోని కాసాపేట గ్రామంలో మాజీ సర్పంచ్ తేలు చంద్రశేఖర్, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని పల్స్ పోలియో చుక్కలు వేశారు. చిన్నారులంత పోలియో చుక్కలు వేయించుకొని పల్స్ పోలియోరహిత సమాజం స్థాపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అరకు పార్లమెంట్లో టిడిపి బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర -పార్వతీపురం:అరకు పార్లమెంటరీలోని ఏడు నియోజకవర్గాల్లో టిడిపిని బలోపేతం చేసి పార్లమెంటు స్థానాన్ని టిడిపి కైవసం చేసుకునేలా కృషి చేస్తానని నూతనంగా అరకు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షురాలుగా నియమితులైన మోజోరు తేజోవతి అన్నారు. ఆదివారం పార్వతీపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా కేక్ కట్ చేసి ఆమెకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగాఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ టిడిపి పార్టీ ఎల్లప్పుడూ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందన్నదానికి తార్కాణం తేజోవతి నియామకమేనని అన్నారు. మహిళా సాధికారతను నిరూపిస్తూ ఆమెకు పార్లమెంటు పార్టీ అధ్యక్షురాలుగా నియమించడం ఆహ్వానించదగ్గ పరిణామమని, ఆమెకు అన్ని విధాల తమ నియోజకవర్గము నుండి పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం ఆమెమాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో విస్తరించి ఉన్న నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో పర్యటించి, కార్యకర్తలు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి రానున్న రోజులలో ఏడు నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకుని పార్లమెంటు సీటును సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని, దీనికి అందరి సహకారం కావాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు

విశాలాంధ్ర -పార్వతీపురం :జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో 9వ తరగతి లోపు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖధికారి పి. బ్రహ్మాజీరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల వల్ల ప్రతి విద్యార్థికి శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రీడ నైపుణ్యం క్రమశిక్షణ, అంకితభావం కలుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పంపే అవకాశం ఉంటుందని తెలిపారు. పాఠశాల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశానికి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు స్కూల్ గేమ్స్ పార్వతీపురం జిల్లా సెక్రెటరీ సబ్బాన మురళి, డివిజన్ ఇంచార్జ్ కె. నాగమణి, నియోజకవర్గ, మండల ఇంచార్జ్ లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. డివిజన్ ఇంచార్జ్ డి.టి గాంధీ, వెంకటరమణ, నియోజకవర్గ ఇంచార్జ్ బి. వైకుంఠం, మాధవరావు, చక్రవర్తి, రాములు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్, సెక్రటరీ ఎం. రామకృష్ణ పి. చంద్ర మిషన్ వాసు, చక్రవర్తి, ఆనంద్,

పోటీల వివరాలు :22వ తేదీ పాలకొండ, కురుపాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్ పి హెచ్ స్కూల్ లో కోకో, వాలీబాల్, యోగ. 23వ తేదీ పార్వతీపురం నియోజకవర్గం బూర్జ జెడ్పిహెచ్ స్కూల్, సాలూరు నియోజకవర్గం మామిడిపల్లి జెడ్పిహెచ్ స్కూల్ లో కబడ్డీ, చెస్, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

బాగువలసలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సాలూరు: మండలంలో పెదపదం పంచాయతీ బాగువలసలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మన్యం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం లో కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంక్షేమానికి సారధి,అభివృద్ధి కి వారధిగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకోవాలన్నారు. ఆయన పరిపాలన కాలంలో దేశంలో ఎక్కడ లేనన్ని సంక్షేమ ఫలాలు పేదప్రజలకు ముఖ్యంగా మహిళలకు అందజేశారని కొనియాడారు. ఐదేళ్ళ పరిపాలనలో అన్నివర్గాల ప్రజలను సంతృప్తి పరిచారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు మహిళలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు మహిళా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

మంత్రి సంధ్యారాణిని కలిసిన డొంకాడ,, దత్తి

విశాలాంధ్ర -జియ్యమ్మ వలస: ఆదివారం రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఆమె నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా డొంకాడ రామకృష్ణ మరియు అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దత్తి లక్ష్మణరావు లు ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ మంత్రులు నారా లోకేష్ గుమ్మడి సంధ్యారాణి లకు కృతజ్ఞతలు తెలుపుతూ తమకు ఈ స్థాయిలో నిలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి డొంకాడ రామకృష్ణ ను సన్మానించారు అనంతరం పార్వతీపురం నియోజకవర్గం శాసనసభ్యులు బోనెల విజయ చంద్రను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈయన వెంట ఒట్టిగడ్డ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు గరుగుబిల్లి మండల అధ్యక్షులు ఉరిటి రామారావు తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రాంబాబు దాసరి రామారావు నాయుడు మండల రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

బహిరంగ మలవిసర్జన రోగాలకు కారణం

విశాలాంధ్ర -కురుపాం:గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన రోగాలు కు కారణం అని ,ప్రతిఒక్కరు పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి అన్నారు. ఆదివారం ఎన్ ఎస్ ఎస్ సేవాశిభిరం లో భాగంగాకురుపాం మేజర్ పంచాయతీ పరిది లోని సీతంపేట లో ఆదివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బహిరంగ ప్రదేశాలు శుభ్రం చేశారు. మలవిసర్జన వలన కలిగినటువంటి అనర్ధాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని ప్రజలకు వివరించి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్ కుమార్తో పాటు గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

విశాలాంధ్ర - పార్వతీపురంటౌన్:ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన ద్విచక్ర వాహనములను సోమవారం బహిరంగ వేలం నిర్వహించబడునని ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శిరీష తెలిపారు. కావునఆసక్తి గలవారు ఉదయం పదకొండు గంటలకు పార్వతీపురం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో జరుగు వేలం పాటకు హాజరు కావాలని కోరారు.

నేడు బహిరంగవేలం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :స్థానిక పురపాలక సంఘ పరిధిలో గల కోడి మాంసం, మేక మాంసం, చేపలు మొదలగు షాపుల నుండి వచ్చిన వ్యర్థాలను తరలించేందుకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కిషోర్ కుమార్ తెలిపారు. సోలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నియమాలు-2016 ప్రకారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, వడ్డేశ్వరం వారి టెలికాన్ఫరెన్స్ నందు పై తెలిపిన వ్యర్థాలను సేకరించి తరలించుకుగాను మరియు మున్సిపల్ ఖజానాకు నెలకు రూ. 25,000/-లు చొప్పున్న యూజర్ ఛార్జీలు చెల్లింపు చేయుటకుగాను ఆశక్తి గలవారు పురపాలక సంఘ కార్యాలయమునకు దరఖాస్తు చేసుకోవాలని అదేరోజు సాయంత్రం జరగబోవు బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరములకు కార్యాలయము పని వేళలలో సంప్రదించాలన్నారు.

శస్త్ర చికిత్సల అనంతరం గ్రామాలకు వృద్ధులు తరలింపు

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కార్పొరేట్ కంటి ఆసుపత్రిలో శుక్రవారం శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి శనివారం ఫాలో అప్ చికిత్సలు తరువాత దృష్టి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అనంతరం ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఏమి ఆహారం తీసుకోవాలి తదితర జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇస్తూ వారందరికీ వారి గ్రామాలకి వెళ్ళడానికి ఉచితంగా రవాణా ఏర్పాటు చేసినట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత కళ్ళ జోళ్లు, మందులు ఇచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డికి రోగులు ధన్యవాదాలు తెలిపారు.

కూటమి నాయకుల ఆత్మీయ కలయిక కార్యక్రమం

విశాలాంధ్ర -వీరఘట్టం: మండల కూటమి నాయకులంతా ఆదివారం ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణమాట్లాడుతూ కార్యకర్తలే నా బలం మీరే నాకు తోడు, మీ ఆశీర్వాదాలు మీ సహకారం ఉంటే ఏ విజయమైన సాధ్యమని, అంతా ఒక కుటుంబం కలిసి ఉండే ప్రతి సమస్యకు పరిష్కారం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కి మండల వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు భయపడేది లేదు

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్ :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయడం సమంజసం కాదని ఆ వ్యాఖ్యలకు ఎవరు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన సందర్బేగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 120 యూనిట్ల బ్లడ్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక బాధ్యతా యుతమైన రాజ్యాంగ పదవిలో ఉండి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సహేతుకం కాదని, ఆయన ఉడత ఊపులకు ఇక్కడ భయపడేది ఎవరూ లేరన్నారు, చేతనైతే ప్రజలకు మంచి పాలనతో పాటు ఉచిత వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే పూర్తి చేసి నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణబొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణజిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, ప్రధాన కార్యదర్శిలు పోల సత్యనారాయణ తప్పిట ప్రసాద్,

మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఎంపీపీలు మజ్జి శోభారాణి, జడ్పిటిసిలు మామిడి బాబ్జీ, అలజంగి రవికుమార్, బలగ రేవతమ్మ, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథం, బి రవికుమార్, వెలిదీ సాయిరాం, రాష్ట్ర దాసరి అనుబంధ విభాగం అధ్యక్షుడు రంగుముద్ర గణపతి, రాష్ట్ర వివిధ అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.